# విషప్రయోగం

"సార్! మీ కోసం యువకుడొకడు వచ్చాడు. పంపించమంటారా?" అడిగాడు సారథి.

డిటెక్టివ్ శిరీష్ రివాల్వింగ్ కుర్చీలో ముందుకువాలి "పంపించు" అన్నాడు.

ఒక నిముషం తరువాత పాతికేళ్ల వయసువున్న యువకుడు లోపలకువచ్చాడు. బల్లకి యివతల నిలబడి పోయాడు.

"కూర్చోండి." అన్నాడు శిరీష్.

యువకుడు కుర్చీజరిపి కూర్చున్నాడు.

"మీ పేరు?" అడిగాడు శిరీష్.

"ముకుందం అంటారుసార్" అన్నాడు ఆ యువకుడు.

"చెప్పండి ముకుందంగారూ! మీరు వచ్చిన పని ఏమిటి?"

"మానాన్నగారు రామానందం. గౌరపల్లెకు కరణం. ఆయన మూడు రోజుల క్రితం మరణించారు." అతడి గొంతు వణికింది.

"సారీ!"

ముకుందం క్షణాల్లో తేరుకున్నాడు. "సార్! ఆయన మరణం నాకు అనుమానం కలిగించింది. మనిషి పిడుగులాగా వుండేవారు. అటువంటిది ఆకస్మికంగా నాన్నగారు పోవడం ఆశ్చర్యకరంగా వుంది." అన్నాడు.

"ఈ సందేహం మీరు ఆయన మరణించిన వెంటనే వెలిబుచ్చి వుండవలసింది. అంత్యక్రియలు ఆపించి వుండవలసింది!"

"చెప్పానుసార్! మా మామయ్యా, నా భార్య, నా తల్లి, యితర బంధువులూ నా సందేహాన్ని కొట్టి పారేశారు. అంత్యక్రియలకు అడ్డం పడుతున్న సంఘ ద్రోహిలాగా నన్ను చూశారు."

"కుటుంబంలో ఈ మధ్య కలతలు రేగాయా?"

"లేవుసార్!"

"మీ తండ్రిగారి మరణం వల్ల మీకు సందేహం కలగడానికి కారణం ఏమిటి?"

ముకుందం యిబ్బందిగా కదిలి, "నాది కేవలం సందేహమే సార్! మా నాన్నగారు గ్రామంలో తిరిగి రావడానికి వెళ్ళారు. రాత్రి వేళ! అర్ధరాత్రివేళ ఎవరో పొలం వెళ్ళే రైతుకు దారికి అడ్డంగా పడి వున్న మా నాన్న కనిపించారు. రైతు మాయింటికి కబురు తీసుకు వచ్చారు." అన్నాడు.

"అంత్యక్రియలలో ఒక భాగంగా శవానికి స్నానం చేయించారా?"

"చేయించాం సార్!"

"ఒంటిమీద గాయాలు కానీ, బట్టలమీద రక్తంగానీ కనిపించాయా? ఆలోచించి చెప్పండి!"

"లేవుసార్! మొదటి నుంచీ ఈ విషయంలో నేను అనుమానం ప్రదర్శించాను కదా! పరిశీలనగా చూశాను."

"దెబ్బతిన్నట్టుగానీ, పీక నులిమినట్టుకానీ..."

ముకుందం తల అడ్డంగా తిప్పాడు.

"ముక్కువద్ద రక్తపుమరక వుందా?"

ముకుందం అయోమయంగా చూశాడు.

"ముక్కువద్ద గుడ్డతో కానీ, తలగడతో కానీ అదిమిపెట్టినట్టయితే కొద్దిసేపటికి వూపిరాడక ప్రాణం పోతుంది. ఒత్తిడికి రక్తనాళం పగిలి ముక్కువద్ద రక్తపు మరక కనిపిస్తుంది. ముక్కు వద్ద గుడ్డ పోగులు కానీ, దూదికణాలు కానీ అంటి వుంటాయి."

"అటువంటివి ఏమీ లేవుసార్!"

శిరీష్ ఆలోచించి, "మిస్టర్ ముకుందం! మీరు నా వద్దకు వచ్చి కూడా విషయం దాచివుంచుతున్నారు. మీకు మీ నాన్నగారి మరణం విషయంలో తెలిసిన దంతా చెప్పకపోతే నేను ఏం చేయగలను?" అన్నాడు.

ముకుందం నొచ్చుకుని "నాకు తెలిసిందంతా చెప్పానుసార్! నాది కేవలం అనుమానం! మా నాన్న ఆకస్మికమరణం పొంది వుండవచ్చు. పొంది వుండక పోవచ్చు. మీరు పరిశోధించాలి." అన్నాడు.

"మీ నాన్నగారికి బ్లడ్ ప్రెషర్ వుందా?"

"వుంది సార్!"

"ఎప్పుడయినా స్ట్రోక్ వచ్చిందా?"

"లేదనుకుంటాను."

"అంత్యక్రియలు ఎలా చేశారు? దహనమా? ఖననమా?"

"శవాన్ని కప్పిపెట్టాంసార్!"

"శవపరీక్షకు ఏర్పాట్లు చేయిస్తాను. మీ బంధువులను ఒప్పిస్తారా?"

"మా అమ్మ చేత ఒప్పిస్తాను సార్!"

శిరీష్ తలూపాడు. "గౌరపల్లె యిక్కడికి ఎంత దూరం?" అన్నాడు.

"ఇరవై కిలో మీటర్లు."

"ముందు మనం గౌరపల్లె వెళ్దాం. మీ నాన్నగారి శవాన్ని మొట్టమొదట చూసిన రైతును ఒక ప్రశ్న అడగాలి!" శిరీష్ కదిలాడు.

సారథికి చెప్పి శిరీష్ డాట్సన్ కారు బయలు దేరతీశాడు. ముకుందం డ్రయివింగ్ సీటు పక్క కూర్చున్నాడు. కారు గౌరపల్లె చేరేసరికి మధ్యాహ్నం పన్నెండయింది. గౌరపల్లెలో ఒక పెంకుటింటి ముందు కారు ఆపించాడు ముకుందం. శిరీష్‌ను కారులోనే వుండమని చెప్పి ముకుందం ఆ యింట్లోకి వెళ్ళాడు. పది నిముషాల్లో వున్న రైతును వెంట పెట్టుకు వచ్చాడు.

శిరీష్ కారు దిగి నిలబడ్డాడు. ఏప్రిల్ నెల ఎండ మ్రగుతూ తగులుతోంది.

"నీడకు రండి బాబూ! అరుగుమీదకూర్చుందాం!" అన్నాడు రైతు.

ముగ్గురూ అరుగుమీద పరచి వున్న ఈత చాపల మీద కూర్చున్నారు. ముకుందం ఆ రైతుకు విషయం చెప్పాడు.

తరువాత శిరీష్, "మీరు రామానందంగారిని రోడ్డు

ఎమ్.వి.వి. సత్యనారాయణ

మీద పడివుండగా చూశారు. అప్పుడు సమయం ఎంత అయివుంటుంది?" అని రైతును అడిగాడు.

రైతు తడుముకో కుండా, "అర్ధరాత్రి దాటివుం టుంది." అన్నాడు.

"అంత రాత్రి వేళ పొలం వెళ్తున్నారు. కారణం ఏమయినావుందా?"

"కుప్పనూర్పిస్తున్నాం బాబూ! అర్ధరాత్రీ అపరాత్రీ అని చూసుకునే వేళకాదు!"

"మీరు శవాన్ని చూడటం ఎలా తటస్థించిందో వివరంగా చెబుతారా?"

"ఏకటి. లాంతరు పట్టుకుని బయలుదేరాను బాబూ! మరో పదడుగులు దాటితే బ్రిడ్జి. అదిదాటి పల్లానికి దిగి పొలం గట్టు పట్టుకోవాలి నేను. బ్రిడ్జికి యివతలగా దారికి అడ్డంగా తెల్లగా కనిపించింది. ముందు వాళ్ళు ఎవరో అరిటిబోదెను తీసుకు వచ్చి అలా పారేశారు అనుకున్నాను. దగ్గరకు వెళ్ళి మరోసారి చూశాను. ఎవరో మనిషి. ఒంటిన గ్లాస్కో బట్టలు న్నాయి. మావూళ్ళో అలా తెల్లటి బట్టలు కట్టుకునే వ్యక్తి రామానందంగారు ఒక్కరే! లాంతరు దించి మొహం వద్ద పెట్టి చూశాను. కళ్ళుమూసి వున్నాయి. కట్టెలో ప్రాణం వున్న ఛాయలు లేవు."

"రోడ్డుకు అడ్డంగా పడుకుని వున్నట్టు వుంది శవం, అవునా?"

"అవును బాబూ! వెల్లకిలా పడుకుని వుంది. వెంటనే రామానందంగారి యింటికి వెళ్ళి చెప్పాను."

"ఆ సమయంలో రోడ్డు మీద మీకు ఎవరైనా కనిపించారా?"

"ఏకటి బాబూ! ఎవరు కనిపిస్తారు?"

"రామానందంగారి మరణం మీద మీ అభిప్రాయం ఏమిటి?"

"ఆయువు చెల్లి పోయింది బాబూ! దారిలోనే ప్రాణం పోయివుంటుంది!"

శిరీష్ తల పంకించాడు. రైతు వద్ద సెలవు తీసుకున్నాడు. ముకుందంతోకలిసి కారులో బయల్దేరాడు.

"శిరీష్ గారూ మీకు పాయింటు దొరికిందా?" అడిగాడు ముకుందం.

శిరీష్ చిరునవ్వుగా చూసి, "మీ నాన్నగారి శవం ఎక్కడ కనిపించిందో చూపండి!" అన్నాడు.

కారు తిరిగి బయలుదేరింది. రెండు మూడూ మలుపులు తిరిగి బ్రిడ్జిమీద ఆగింది. ముకుందం, శిరీష్ కారు దిగారు. బ్రిడ్జికి కొద్ది దూరంలో ముకుందం ఆగాడు. కాలితో రోడ్డు మీద అడ్డంగా గీగీశాడు.


"మీ నాన్నగారు నడచి వస్తున్నారు. అకస్మాత్తుగా బ్లడ్ ప్రెషర్ పెరిగింది అనుకుంటాం. గుండెలో నొప్పి వచ్చింది. మనిషి కూర్చుండి పోతాడు. నొప్పి విపరీతమైంది. మనిషి వెనుకకు పడిపోతాడు. లేదా ముందుకు కుప్పకూలిపోతాడు. అంతేకాని వాసమట్టలాగా రోడ్డుకి అడ్డంగా పడిపోడు." శిరీష్ రోడ్డును పరిశీలించాడు.


మట్టిరోడ్డు. రోడ్డుకి అటూయిటూ వెంట పొలాలు. పంట కోసి కుప్పలు వేశారు.

ముకుందం కళ్ళు పెద్ద వయాయి. "కరెక్ట్ సార్! నా అనుమానం స్పష్టంగా చెప్పలేకపోయాను." అన్నాడు.

శిరీష్ అతడి భుజంతట్టి, "శవాన్ని ఎక్కడ పాతి పెట్టారు?" అన్నాడు.

ముకుందం పొలాల్లోంచి దారి తీశాడు. శిరీష్





అతడిని అనుసరించాడు. పొలాల మధ్యలో ప్రహరీ గోడ కట్టిన స్మశానం వుంది. ఇద్దరూ స్మశానంలోకి నడిచారు. మర్రిచెట్టు వూడలు దిగి మధ్యగా వుంది. రెండు తులసి కోటలున్నాయి. ఒక పక్కగా బోదె వుంది. బోదె కాలువలో బురద నీరు ప్రవహిస్తోంది. తులసి కోటకు కొద్ది దూరంలో పొడవు పాటి మట్టి కుప్పవుంది. మట్టికుప్ప మీద ముగ్గుపెట్టి వుంది.

ముకుందం అక్కడ ఆగాడు.

## 2

"అబ్బర్డ్!" క్రయిమ్ బ్రాంచ్ యిన్‌స్పెక్టర్ కుమార్ అరిచాడు.

సారథి అతడిని పరిశీలనగా చూశాడు. మెల్లగా గొంతు సవరించుకుని, "మేజిస్ట్రేటుగారు ఉత్తరువు వేశారు. మీ సమక్షంలో శవాన్ని వెలికి తీసి పరీక్ష చేయించమన్నారు." అన్నాడు.

కుమార్ తమాయించుకుని, "శిరీష్ గొరపల్లెలోనే వున్నాడా?" అని అడిగాడు.

సారథి తలూపాడు. "అక్కడి నుండే ఫోన్ చేశారు నాకు!"

"ఎంత కాలమయింది శవాన్ని పాతిపెట్టి?"

"మూడు రోజులు. అంటే ఏప్రిలు నాలుగునాడు అన్న మాట!"

"అబ్బ! ఏం అసాధ్యం తీసుకువచ్చారయ్యా!"

సారథి నవ్వు అణచుకున్నాడు. కుమార్ జీపు తీశాడు. సాంకేతిక సిబ్బంది మరో జీపులో బయలు దేరారు. అంబులెన్స్ వాన్ రెండు జీపుల వెనుక వస్తోంది. మధ్యాహ్నం మూడుగంటలకు మూడు వాహనాలు గొరపల్లెకు చేరుకున్నాయి. స్మశానం ముందు ఆగాయి. గ్రామ మునసబూ, ముకుందం బంధువులూ, మరి కొందరు పెద్దమనుషులూ స్మశానం దగ్గర హాజర య్యారు.

కుమార్ వద్దకు వచ్చాడు శిరీష్. "కుమార్! శవాన్ని వెలికి తీయించు. చీకటి పడేలోగా మార్చ్యురీకి చేరు కోవాలి"అన్నాడు.

కుమార్ తలూపి తన సిబ్బందికి తగిన సూచన లిచ్చాడు. ముగ్గుపెట్టిన మట్టి కుప్ప వద్దకు పారలతో మనుషులు వచ్చారు. కుమార్ యిస్తోన్న సూచనల ప్రకారం మట్టి కుప్పను తవ్వసాగారు. గొయ్యి లోతు పెరిగే కొద్దీ చెడువాసన వస్తోంది. ఎలా అయితే నేం శవం బయట పడింది. శవం బిగుసుకు పోయివుంది. మట్టి పూసినట్టుగా శవం వుంది.

శవాన్ని పరిశీలనగా చూశాడు శిరీష్. బతికి వుండగా రామానందం పచ్చటి మనిషి. శవం తెల్లగా పాలి పోయివుండాలి. కాని శవం నీలం రంగులో వుంది. పెదిమలు, చేతి గోళ్ళు నాచుపట్టిన రంగులో వున్నాయి.

"శవానికి ఎక్కడా పురుగుపట్టిలేదు. చూశావా?" అన్నాడు శిరీష్ శవం మీదకు ఒంగి.

"అదే ఆశ్చర్యంగా వుంది. ఈపాటికి ఫ్లెష్ అంతా చెడిపోయి పురుగు పట్టి వుండాలి!" అన్నాడు కుమార్.

ప్రహరీయివతల కారు ఆగింది. కారులోంచి విలాస వంతమైన దుస్తులలో వున్న స్త్రీ దిగింది. ఆమె స్మశానం గుమ్మం వద్దకు వచ్చింది.

అప్పుడే శవాన్ని అంబులెన్స్‌లో ఎక్కిస్తున్నారు.

ఆమె కెవ్వున అరిచి గుమ్మంలో పడిపోయింది. పోలీసులు ఆమె వద్ద కు పరుగెత్తారు. ఆమెకు అప్పటికే స్పృహ తప్పింది.

"ఆమె ఎవరు?" అడిగాడు కుమార్.

"జయప్రదాదేవి, జమీందారిణి." అన్నాడు గ్రామ మునసబు.



### మౌనం

చెట్టులా
స్మృతుల పుష్పాల్తో
గుబాళిస్తూ వుంటుంది
మౌనం-
దీపంలా
అనుభవాల కిరణాల్తో
గుండె గదిని
ఆక్రమిస్తూ వుంటుంది
మౌనం-
మేఘంలా
ఆశల చినుకుల్తో
కరుగుతూ వుంటుంది
మౌనం-
ఆమనిలా
భవితవ్యపు చిగుళ్ళను
బతుకు చెట్టుపై
చిగురింపజేస్తూ వుంటుంది
మౌనం-
తూర్పులా
ఆలోచనా సూర్యుణ్ణి
ఆవిష్కరిస్తూ వుంటుంది
మౌనం

—కొత్వాలు అమరేంద్ర

## 3

డిటెక్టివ్ శిరీష్ పోర్టికోలో కారు ఆపాడు. కారు దిగి ముందుకు నడిచాడు. జయప్రదాదేవి అతడికి ఎదురు వచ్చింది.

"లోపలకు రండి." అంది ఆమె.

ఆమెను పరిశీలనగా చూశాడు శిరీష్. జయప్రదా దేవి గొప్ప అందగత్తె. మొహాన తిలకం వుండివుంటే... శిరీష్ గతుక్కుమన్నాడు ఆమెకు నిండాపాతికేళ్ళుండవ్. ఆమెకు అప్పడే వైధవ్యం ప్రాప్తించింది!

ఇద్దరూ డ్రాయింగ్ రూంలో కూర్చున్నారు.

"మీవారు శంకరరావు గారు ఇటీవలనే పోయినట్టు తెలిసింది. వెరీసారీ!" అన్నాడు శిరీష్.

"అవును శిరీష్ గారూ! మా వారికీ, రామానందం గారికీ మంచి స్నేహం వుంది." అంది జయప్రదాదేవి.

"రామానందంగారి శవాన్ని వెలికి తీసి మీవంటి ఆత్మీయులను బాధపెట్టి వుంటాం." అన్నాడు శిరీష్.

జయప్రదాదేవి విచారంగా నవ్వి, "మీ డ్యూటీ మీది. ఇంతకూ రామానందం గారి మరణం వెనుక రహస్యం ఏమయినా తెలిసిందా?" అంది.

"రహస్యమా! ఆయన మరణం వెనుక రహస్యం ఏం వుంటుంది?"

పని మనిషి కాఫీలు సర్వ్ చేసింది.

"రహస్యం తెలుసు కోవడానికి కాకపోతే శవాన్ని ఎందుకు వెలికి తీయించారు?" అడిగింది జయప్రదా దేవి.

"కేవలం అనుమానం మీద"

"అనుమానమా?"

శిరీష్ నుదురు చిట్లించాడు. తాను ప్రశ్నలు అడగాలని వచ్చాడు. ఆమె చేత ప్రశ్నలడిగించు కుంటు న్నాడు.

"మీవారు మరణించి ఎంత కాలమయింది?" ఎదురు ప్రశ్న వేశాడు శిరీష్.

"పదిహేను రోజులయింది."

"మీ వారికీ రామానందంగారికీ స్నేహం ఎలాంటిది?"

"రామానందంగారు ఈ వూరి కరణం. మావారికి ఇన్స్యూరెన్స్ చేయించారు."

"ఎంతకు?"

"పది లక్షల రూపాయిలు."

"మీరు క్లెయిమ్ చేశారా?"

"ఆ! పెద్ద శ్రమ లేకుండానే భీమా సొమ్ము ముట్టింది."

"మీరు మీ వారికి రెండో వివాహమా?"

"అవును. వారి మొదటి భార్య జబ్బు చేసి పోయింది."

"శంకరరావు గారికీ మీకూ చాలా తేడా వుంది వయసులో." శిరీష్ ఓరకంట గుమ్మంలోకి చూశాడు. గుమ్మంలోకి ఎవరో వచ్చి నిలబడ్డారు. అతడు తెల్ల బట్టలు కట్టుకున్నాడు. మనిషి హుందాగా వున్నాడు.

అప్పటికి జయప్రదాదేవి కూడా అటుచూచి,

"రండి డాక్టర్ గారూ! వీరు డిటెక్టివ్ శిరీష్." అంది. తరువాత శిరీష్‌వైపు తిరిగి, "డాక్టర్ పరాత్పరంగారు. మా ఫ్యామిలీ డాక్టర్" అంది.

శిరీష్, పరాత్పరం పరస్పరం విష్ చేసుకున్నారు.

"శంకరరావు గారికి అరవైదాటాయి. అపుడు ఆయనకు వెనకా ముందూ నా అనేవారు లేకపోవడం లోటుగా తోచింది. జయప్రదాదేవి ఆయనను యిష్టపడే పెళ్లి చేసుకుంది." అన్నాడు పరాత్పరం.

"శంకరరావు గారి జీవితాన్ని రెండో పెళ్ళికి ముందు భీమా చేశారా? రెండో పెళ్లి అయాక చేశారా?"

"పెళ్ళి అయాకనే. తన మరణంతర్వాత జయప్రదాదేవి ఇబ్బందులపాలు కాకూడదని శంకరరావు గారు భావించేవారు."

"శంకరరావుగారు ఎలా మరణించారు?"

"ఆయనకు బ్లడ్ ప్రెషర్‌వుంది. గుండె జబ్బు వచ్చింది. గట్టి స్ట్రోక్."


"మీరే డెత్ సర్టిఫికేటు యిచ్చారా?"

డాక్టర్ పరాత్పరం తలూపాడు.

"మీకు రామానందంగారితో పరిచయం వుంది కదా?"

"వుంది."

"రామానందం ఎటువంటివాడు?"




"చాలామంచివాడు. ఇన్స్యూరెన్స్ ఏజెంటు కాబట్టి సహజంగా సౌమ్యంగా వుంటాడు."

"అతడు ఆకస్మికంగా మరణించాడు. అతడి మరణం వల్ల మీరు సర్టిఫై చేశారా?"

డాక్టర్ పరాత్పరం విచారంగా చూచి, "ఆ రోజునే వూళ్ళోలేను! మరునాడు వచ్చాను." అన్నాడు.

"అతడికి గుండె జబ్బువున్నట్టు ఎప్పుడయినా మీకు తెలిసిందా?"

"తెలుసు. ఒకసారి అతడికి మాత్రలు కూడా యిచ్చాను."

"దారిలో నడుస్తోన్న వ్యక్తి అకస్మాత్తుగా గుండె జబ్బుకు గురయితే అతడు నేలమీద ఎలా పడతాడు?"

"కుప్పకూలిపోతాడు."

"కాని రామానందం దారికి అడ్డంగా చాపచుట్టలాగా పడి వున్నాడు. అతడి మొహంలో గుండె నొప్పితో బాధపడిన చిహ్నాలు లేవు."

"గుండె నొప్పితో పోయివుండక పోవచ్చును. బ్రెయిన్ హెమరేజ్‌తో పోయివుండవచ్చును."

శిరీష్ తలూపాడు. మౌనంగా ఆలోచించుకుంటూ వుండిపోయాడు. సహజంగా చనిపోయినట్టు గ్రామస్తులు భావిస్తోన్న శంకరరావు, రామానందం యిద్దరూ గుండె జబ్బు రోగులు. ఇద్దరూ పదిహేను రోజుల తేడాలో మరణించారు. ఇద్దరూ డా.పరాత్పరానికి తెలుసు. మృతులిద్దరిలో ఒకడు భీమా చేయించిన వాడయితే, రెండోవాడు భీమాపాలసీ తీసుకున్నవాడు.



శిరీష్ కళ్ళెగరేశాడు. రామానందం ఎలా చని పోయాడో పోస్ట్‌మార్టం రిపోర్ట్ వస్తేనే కాని తాను ముందుకు వెళ్ళలేడు. ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేడు.

జయప్రదాదేవి దగ్గర, డా.పరాత్పరం వద్ద సెలవు పుచ్చుకుని బయటకు కదిలాడు. డాట్సన్ కారు బయలు దేరింది.

"అతడికి అంత సమాచారం నిన్ను ఎవరిమ్మా న్నారు?" అడిగాడు డా.పరాత్పరం.

"మామూలు సమాచారమే. బయట ఎవరి నోటనో వేసే కంటె మనమే ముందు ఆ సమాచారం యిస్తే మంచిదని తోచింది." అంది ఆమె.

"అవును। అందుకే నేను కూడా కాస్త ఎక్కువే సమాచారం చెప్ప వలసి వచ్చింది."

"ఇతడిని యిన్స్యూరెన్స్ కంపెనీ వాళ్ళు పంపా రేమో!"

"కాదు. ముకుందం తీసుకు వచ్చాడు."

"ఏం? అతడి తండ్రి మరణం అంత సస్పెన్స్ కలిగించిందా?"

"ఎవడు వచ్చినా ఏం చేస్తాడు గుండె జబ్బుతో పోయినవాడికి?"

"చాప చుట్టలాగా ఎందుకు పడ్డాడు?"

"మనకు అక్కరలేని విషయాలు..." డాక్టర్ పరాత్పరం మాటలు ఆపేశాడు. గుమ్మం వద్ద శిరీష్ ప్రత్యక్షమయ్యాడు.

"క్షమించాలి. ఇంగ్లీషు నవల బల్ల మీద మరచి పోయాను" అన్నాడు శిరీష్ బల్లను సమీపించి.

బల్లమీద ఇంగ్లీషు నవల వుంది. శిరీష్ నవల అంది పుచ్చుకుని వాళ్ళకు కృతజ్ఞతలు చెప్పకుని వెళ్ళిపోయాడు.

జయప్రదాదేవీ, డా.పరాత్పరం మొహాలు చూసు కున్నారు.

## 4

"సారథీ! నువ్వు డా.పరాత్పరాన్ని వెంటాడు. రామానందం మూడో తేదీరాత్రి మరణించాడు. మూడో తేదీ రాత్రి పరాత్పరం ఎక్కడ వున్నాడో, అతడి అలవాట్లు ఏమిటి - ఈ విషయాలు తెలుసుకో." అన్నాడు శిరీష్.

సారథి తలూపాడు.

శిరీష్ మరోసారి చేతిలో వున్న కాగితాలు తిరగ వేశాడు. రామానందం మరణం గురించి కుమార్ పంపించిన పోస్ట్ మార్టం రిపోర్టే అది. రామానందంది సహజమరణం కాదు. పొటాషియం సైనెడ్ అత శరీరంలో ప్రవేశపెట్టారు. జీర్ణకోశం లీవర్ ఎర్ర బడ్డాయి. వాటిని ఎర్రగా కంది పోయే లాగా చేసే శక్తి ఒక్క పొటాషియం సైనెడ్‌కి మాత్రమే వుంది. అంతే కాదు పొటాషియం సైనెడ్ ప్రయోగంలో మరణించిన వ్యక్తి ప్రాథమిక పరీక్షలో గుండె జబ్బుతో పోయిన వ్యక్తి లక్షణాలు కలిగి వుంటాడు. హత్య మూడో తేదీ రాత్రి 8 గం- తెల్లవారు జామున రెండు గంటలకూ మధ్య జరిగి వుండాలి అని పోలీస్ సర్జన్ అభిప్రాయ పడ్డాడు.

తెల్లవారితే నాలుగో తారీఖు అన్నమాట!

శవం రైతుకు కనిపించింది అర్థరాత్రి ప్రాంతంలో కాబట్టి, ఆ రాత్రి 8-12 గంటల మధ్య రామానందం మరణించి వుండాలి.

సారథి మెల్లగా దగ్గాడు.

"చెప్పు సారథీ!" అన్నాడు శిరీష్.

"రామానందం చావుకు లాగానే శంకరరావూ మరణించాడేమో!"

"కావచ్చు. కాని అది పదిహేను రోజుల క్రితం నాటి మాట! పైగా శంకరరావు శవాన్ని దహనం చేశారట! అందువలన అది కేవలం వూహ మీద తేలవలసినదే!"

"జయప్రదాదేవికి పరాత్పరంతో అక్రమ సంబంధం వుందా?"

"ఆమె వయసులో వుంది. కేవలం డబ్బు ఒక్కటే ఆమెలో రగిలే యవ్వనానికి మందు కాదు. పరాత్పరం ఆమెకు బాగా అండగా వున్నాడు. పైగా పది లక్షల రూపాయిలతో వచ్చిన పడుచు పిల్ల ఎవరికి చేదు?"

సారథి మెల్లిగా లేచాడు. "నేను వెళ్ళి వస్తాన్సార్" అన్నాడు.

"సారథీ! ఏమరుపాటు పనికి రాదు. అవతలి వ్యక్తి పొటాషియం సైనెడ్ ప్రయోగించడానికి వెనుకంజ వేయడు!"

సారథి తలూపి బయటకు నడిచాడు. డిటెక్టివ్ శిరీష్ నడుచుకుంటూ ముకుందం యింటికి వచ్చాడు. ముకుందం అతడిని సాదరంగా లోపలకు తీసుకు వెళ్ళాడు.

"ముకుందం! మీ నాన్నగారు పాలసీలు యిప్పించే వారు.. ఆ వివరాలు నాకు కావాలి!" అన్నాడు శిరీష్.

ముకుందం తలూపి గదిలోకి వెళ్ళి ఫైల్సు తీసుకు వచ్చాడు. శిరీష్ వాటిని ముందు వేసుకుని తిరగవేయ సాగాడు. శంకరరావు పాలసీ వివరాలు దొరికాయి. శంకరరావు పది లక్షల రూపాయిలకు పాలసీ తీసుకు న్నాడు. నెలనెలా వాయిదాలు కట్టే పద్ధతి మీద నాలుగు వాయిదాలు మాత్రమే కట్టాడు. తర్వాత రిస్క్ ఎదురై యింది. పది లక్షల రూపాయిలు భీమా కంపెనీ చెల్లించింది. డా.పరాత్పరం యిచ్చిన మెడికల్ సర్టిఫి కేటు ట్రూకాపీ వుంది. దానిలో సాక్షిసంతకాలలో ఒక సంతకం రామానందానిది. రెండో సంతకం అర్థంకా లేదు.

శిరీష్ ఆ సంతకం గురించి ముకుందాన్ని అడిగాడు. "ఆ సంతకం లెఫ్టినెంట్ జేసుదాస్‌ది సార్!" అన్నాడు ముకుందం.

## 5

"సార్! మూడో తేదీ రాత్రి డాక్టర్ పరాత్పరం, లెఫ్టినెంట్ జేసుదాస్ కలసి ఈ గ్రామంలోనే పరాత్పరం యింట్లో గడిపారు. ఇద్దరూ ఆ రాత్రి మందుపార్టీలో తలమునకలుగా వున్నారని తెలిసింది." అన్నాడు సారథి.

శిరీష్ తలూపి, "జేసుదాస్ చిరునామా తెలుసు కున్నావా?" అన్నాడు. సారథి కాగితం ముక్క అందిం

• కాలమ్ మిటని కథ •

"ఒరేయ్ సుబ్బారావు పందెం. నే చెప్పిన పని నువ్వు చెయ్యలేవని" అన్నాను.

"ఏమన్నావ్ ! చెప్పు— ఎంతెంత పందెం? ఏదైనా సరే చేసి చూపిస్తాను" అన్నాడు సుబ్బా రావు.

"పది రూపాయిలు, సరేనా"

"ఓ.కే. ఏం చెయ్యాలో చెప్పు" అన్నాడు సుబ్బారావు హుషారుగా భుజాలెగరేస్తూ.

"విను. ఎదురుగా ఆగివున్న నెంబర్ నైన్ బస్సులో నీలం చీర అమ్మాయి వుంది చూశావూ— ఆ అమ్మాయి బుగ్గమీద చిటికేసి చెయ్యి పట్టుకోవాలి" అన్నాను.

"ఓ అలాగే !" అన్నాడు సుబ్బారావు.

ఇంతలో బస్సు కదిలి మెల్లగా మా బస్సు దగ్గరకు వచ్చేసింది. చటుక్కున సుబ్బారావు చెయ్యి బయటకు పెట్టి "హల్లో సావిత్రీ బాగు న్నావా?" అని ఆమె బుగ్గమీద చిటికేసి చెయ్యి పట్టుకున్నాడు.

### పందెం

ఒక్క క్షణం ఆమెకేమీ అర్థం కాలేదు. వెంటనే వాడి చెయ్యి విదిల్చికొట్టింది. బస్సు స్పీడందుకొని ముందుకు దూసుకుపోయింది. మా బస్సు కూడా బయలుదేరింది.

సుబ్బారావు నావైపు చూసి, "సారీ! ఎంత పొరపాటు జరిగింది— మా సావిత్రనుకున్నాను" అన్నాడు చాలా సీరియస్‌గా.

ఆ మాటలకు నాకు నవ్వు వచ్చింది. కాని బలవంతాన ఆపుకున్నాను.

బస్సు దిగగానే "ఏవిరా పది రూపాయిలు" అనడిగాడు.

నేను పర్సులోంచి పది రూపాయిల నోటు అందించాను.

నోటు అందుకోబోయిన సుబ్బారావు గొల్లు మన్నాడు.

"ఏమిట్రా ఏం జరిగింది" అన్నాను నేను కంగారుగా.

"ఉంగరం... ఉంగరం... పోయింది. ఇందాక అమ్మాయి చెయ్యి పట్టుకున్నప్పుడు లాగేసినట్టుంది" అని సుబ్బారావు గొల్లుమన్నాడు.

— డి.వి.వి.సత్యనారాయణ

వాడు. శిరీష్ చదివాడు.

లెఫ్టినెంట్ జేసుదాస్,
10-16, పూర్‌బాగ్ వీధి,
సింహాచలం.

"సారథీ! పద. సింహాచలం వెళ్దాం!" అన్నాడు శిరీష్ డాట్సన్ కారు తీసి.

కారు గొరపల్లె నుండి బయలుదేరింది. పూర్ బాగ్ వీధిలో 10-16 నెంబర్ యింటి ముందు ఆగింది. సారథి కారు దిగి తలుపు తట్టాడు. పొడవుగా బలంగా వున్న వ్యక్తి తలుపు తెరిచాడు.

"లెఫ్టినెంట్ జేసుదాస్‌గారు..." అన్నాడు సారథి.

అతడు మందహాసంచేసి "నేనే. మీరెవరు?" అన్నాడు. సారథి తననూ, శిరీష్‌నూ పరిచయం చేశాడు. జేసుదాస్ యిద్దరినీ లోపలకు ఆహ్వానించాడు. ముగ్గురూ ఎదురెదురు కుర్చీలలో కూర్చున్నారు.

"చెప్పండి మిస్టర్ శిరీష్! మీరు నావద్దకు ఎలా రాగలిగారు?" అడిగాడు జేసుదాస్.

"మీరు శంకరరావుగారు చనిపోయినట్టు యిచ్చిన డెత్ సర్టిఫికెట్టు మీద సాక్షి సంతకం చేశారు. అవునా?" అడిగాడు శిరీష్.

"అవును. రామానందం గారు సంతకం చేయమని కోరారు."

"శంకరరావు గారు ఎలా చనిపోయారు?"




"గుండె జబ్బుతో."

"ఇన్స్యూరెన్స్ చేసిన నాలుగు నెలలకే ఆయన చనిపోవడం మీకు ఆశ్చర్య కరంగాలేదా?"

"ఆశ్చర్యం దేనికి?"

"ఆల్ రైట్! శంకరరావుగారు చనిపోయినపుడు మీరు ఎక్కడ వున్నారు?"

"నేను ఊళ్లోనే వున్నాను. అంటే గొరపల్లెలోనే. జయప్రదాదేవి గారిని చూచివద్దామని వెళ్ళాను. అప్పటికే ఆయన తన బెడ్ మీద చనిపోయివున్నారు. డాక్టర్ పరాత్పరం ఆయనకు కృత్రిమ శ్వాసకల్పించ డానికి ప్రయత్నిస్తున్నారు. ఫలితం దొరకలేదు."

"జయప్రదాదేవి గారు ఎక్కడ వున్నారు?"

"బెడ్ ప్రక్కనే"

"జయప్రదాదేవిగారు మీకు ఎలా తెలుసు?"

"ఆమె నా క్లాస్‌మేట్. డిగ్రీలో."

"ఆమె వయసులో బాగా పెద్దవున్న శంకరరావు గారిని పెళ్లి చేసుకోవడం మీకు వింతగా లేదా?"

"వింతే! కాని ఎవరి జీవితం వారిది!"

"ఆమెను మీరు ఎందుకు కలుసుకోవాలను కున్నారు?"

"నాకు సరిహద్దులో డ్యూటీ పడింది. అటు వెళ్లి పోయే ముందు ఆమెను చూడాలనిపించింది. అంతే! ఆమెకు వైధవ్యం సంభవించాకగానీ ఆమెను చూడలేక పోయాను."

"థాంక్యూ ఫర్ యువర్ కైండ్ ఇన్‌ఫర్‌మేషన్!" శిరీష్ నవ్వి లేచాడు. సారథి అతడిని అనుసరించాడు


Grams: 'STAYWELL'    Phone: 22681 (7 Lines)

HOTEL SUDARSAN

*Vegetarian Boarding & Lodging*

**Kothapet, GUNTUR - 522 001 (A.P.)**

Two Star Tourist Department Approved Hotel at
**GUNTUR (A.P.)**

**For Comfortable Stay and Delicious Food**

*With Best Compliments From:*

Lion MADDI RANGANATH SAI
Director, Hotel Sudarsan, GUNTUR

అపరాధ పరిశోధకులిద్దరూ బయటకు నడిచారు. కారు గౌరపల్లె బయలు దేరింది.

"సార్! గమనించారా! జయప్రదాదేవి ప్రసక్తి వచ్చినప్పుడు ఇతగాడి మొహంలో మార్పు కనిపించింది. మొహం వెలిగిపోయింది." అన్నాడు సారథి.

శిరీష్ తలూపి, "ఇద్దరూ కాలేజిలో క్లాస్ మేట్స్. కాని పెళ్ళి చేసుకోలేదు. ఆమె ముసలాడిని పెళ్లాడింది. ఆమె మీద ఇతడు ప్రేమ కురిపిస్తున్నాడు. ఆమె కు రెండో పక్క డా.పరాత్పరం అంగరక్షకుడు."

"పైగా ఆమె వెనుక పది లక్షల రూపాయిల హార్డ్ క్యాష్ వుంది."

"అవును. ఆ సొమ్మును లెక్కలోకి తీసుకోవాలి. సాక్షిసంతకం చేసిన రామానందం విష ప్రయోగంతో మరణించాడు. ఎవరు చంపారు? కారణం ఏమిటి?"

"నాకు ఒకటి తోస్తోంది సార్ ! శంకర్‌రావుది కూడా ఆకస్మిక మరణమే! అతడు చనిపోయినపుడు కూడా పరాత్పరం, జయప్రదాదేవి మాత్రమే అతడి పక్క వున్నారు. రామానందం శవాన్ని గోతిలోంచి తీసేటపుడు జయప్రదాదేవి స్మశానానికి వచ్చింది. అంటే రామానందం మరణం వెనుక రహస్యం వుందేమో! అది కాస్తా అవిడకు తెలుసేమో!"

"నీ వాదం బాగుంది. శంకరరావును పరాత్పరం గానీ జయప్రదాదేవి కాని హత్య చేశారనుకుందాం. భీమా సొమ్ము క్లెయిమ్ చేసేటపుడు రామానందం వాళ్ళ పథకం కనిపెట్టి వుంటాడు. పది లక్షలలో వాటా అడిగి వుంటాడు. అవును. సంతకం పెట్ట డానికి ఒప్పుకుని తన వాటా అడిగి వుంటాడు. వాళ్ళు యివ్వి వుండరు. చూచి చూచి విసుగెత్తి అతడు బెదిరించి వుంటాడు. రామానందాన్ని కూడా వాళ్ల అడ్డం తప్పించుకున్నారు."

"అంటే జేసుదాస్ కి క్లీన్ సర్టిఫికెట్టా?"

శిరీష్ తల విదిలించాడు. "మనం యితడి విషయం దాటవేశాం. నాటకంలో యితడికీ పాత్ర వుందో లేదో తెలియదు."

"నన్ను జేసుదాస్‌ను వెంటాడమంటారా?"

శిరీష్ తల అడ్డంగా తిప్పి ఆలోచనలో పడ్డాడు. కారు గౌరపల్లె చేరుతోంది. అకస్మాత్తుగా శిరీష్ కారును రివర్స్ చేశాడు.జేసుదాస్ యింటిముందు కారు ఆపాడు.

అపరాధ పరిశోధకులను చూచి జేసుదాస్ ఆశ్చర్య పోయాడు.

"రండి. మరల వచ్చారేం?" అన్నాడు.

" మిస్టర్ జేసుదాస్! ఒక విషయంలో సందేహం కలిగింది. తీర్చు కుంటాను. సహకరిస్తారా?" అడిగాడు శిరీష్.

"తప్పకుండా! నేను మిలటరీ వాడిని. చట్టానికి సహకరించడం నా విధి."

"థాంక్యూ. నేను మాట అంటాను. తడుముకొన కుండా మీరు మాట అనాలి.వేరే మాట అన్నమాట! సంబంధం మాత్రం వుండాలి."

"అనండి సార్!"

"రాత్రి"

"పగలు"

"బెడ్"

"రోగి"

"పొటాషియం"

"క్లోరైడు"

"స్త్రీ"

"ప్రేమ"

"ప్రయాణం"

"విమానం"

"సైన్యం"

"సరిహద్దు"

"డెత్ సర్టిఫికెట్టు"

"సంతకం"

"శవం"

"దహనం"

"రక్తపు పోటు"

"గుండె నొప్పి"

శిరీష్ అతడితో కరచాలనం చేశాడు. కృతజ్ఞతలు చెప్పకుని కారు బయలుదేరతీశాడు.

సారథి అయోమయంగా చూశాడు. "ఏమిటి సార్?" అన్నాడు.

శిరీష్ మందహాసం చేసి, "ఇది మనస్తత్వ విశ్లేషణ పద్ధతి. జేసుదాస్ మాటలలో అతడి శాయిలీ వ్యక్త మయింది. అతడికి ఆలోచించుకునే వ్యవధి లేకుండా ఎదురు సమాధానం అడిగాను. అతడు చెప్పిన సమాధానాలలో శంకరరావు మరణం గురించి డాక్టర్ పరాత్పరం, జయప్రదాదేవి అతడితో చెప్పిన కథనం తాలూకా పదాలేవున్నాయి. పొటాషియం సైనెడ్ విషయమే అతడికి తెలియదు. పద! చిన్న డ్రామా ఆడదాం! జయప్రదాదేవి యింటికి వెళ్తున్నాం." శిరీష్ అతడికి సూచనలివ్వసాగాడు.

## 6

జయప్రదాదేవి మనోహరంగా నవ్వింది. శిరీష్ ఆమె వంక ఆరాధనా పూర్వకంగా చూశాడు. దీపం వెలుగులో ఆమె మెరిసి పోతోంది.

"మీరు చాలా అందంగా వుంటారు మాడం!" అన్నాడు శిరీష్.

"వూ!" హోయలు చిలికింది.

"మీ నుదుట తిలకం వుంటే మరింత కళ!"

జయప్రదాదేవి నవ్వబోయి ఆగింది. తలుపు మీద టకటకటక చప్పుడయింది. ఆమె మొహంలో కళ తప్పింది.

"ఎవరది?" అందామె.

"ఎవరు?" శిరీష్ లేచి తలుపు తెరిచాడు. తలుపు అవతల ఎవరూలేరు.

"చప్పుడు విన్నారా?" అడిగాడు శిరీష్.

"విన్నట్టు తోచింది."

"ఏమో... నాకు వినిపించలేదు."

టక్...టక్...టక్... ఈసారి కిటికీ తలుపు మీద చప్పుడయింది. శిరీష్ మెల్లగా తలుపు చేరవేసి ఆమె ఎదురుగా కూర్చున్నాడు.

## కాంతి హేల

కటిక చీకటి పొరలను చిటులజేసి
దీప కళికలు పొదలె సందీప్త మహిమ
అలముకొను నిరాశా నిస్పృహలకు నడుమ
మెలగు నాశా భ్రమల వోలె మినుకుమనుచు.

బుస్సుమనుచు పైకి లేచి పెన్ పుట్టనుండి
ప్రబలి యాడెడు తెలి త్రాచుపాము పగిది
చిచ్చుబుడ్డి పూవులు పైకి విచ్చి లేచి
కూలె నొకసారి యాంధ్రుని క్రోధమట్లు.

చిటపట మటంచు నటనట పెటిలి పడియె
కప్పగంతులు దీపాల కాంతులందు
చీటికిని మాటికిని భర్త చెంత జేరి
వేసటంబెట్టు గయ్యాళి పెండ్లమట్లు.

గిరగిరం దిర్గి పూవులు కెరల చిమ్మి
యుస్సురని యాగి పోయెడు నొక్కసారి
విష్ణుచక్రమ్ము; సంసార విభవమెల్ల
విడిచి దివి జేరు జీవుని విధము తోప.

జనుల గుండెలు పగుల భూనభములడల
పెద్ద ధ్వనితో టపాకాయ ప్రేలిపోయె
అతి మదమ్మున నిక్కుచు నదరిపడిన
పరమ దుష్టుని శీల సంపతనమట్లు.

అరయ మూఢుని హృదయాన నలముకొన్న
అజ్ఞతం బోలె చీకటి యావరింప
క్రమత దానిని తొలగించు జ్ఞాని వాక్య
ములను బోలెడు దీపాల కళిగ లెగసె.

మెలగు పసివాని బోసినవ్వుల చెలంగు
తళుకు కాంతుల వోలె మతాబ చిందె
తెల్లనగుచు వెల్గు; నిస్స్వార్థ దేశ సేవ
సలుపు సత్పూరుషుని కీర్తి వెలుగు వోలె.

—మొవ్వ వృషాద్రిపతి

"శంకరరావుగారు తలుపు మీద మూడుసార్లు కొడతారు." అంది ఆమె... "అచ్చగా అలాగే..."

"పోనీ లెండి! ఆయన ప్రశాంతంగా మరణించారు. ఆయన ప్రసక్తి దేనికి?"

"కిటికీ మీద మూడుసార్లు కొట్టినట్టు చప్పుడవుతోంది."

"ఏ పక్షో... కీటకమో..."

"కాదు..." ఆమె కిటికీ వైపు చూచింది. కిటికీలోంచి వడవా కనిపిస్తోంది. "చూశారా? వడవా చివర... ఎవరో..." కీచుమంది ఆమె.

మరుక్షణంలో దీపాలు ఆరిపోయాయి.

"అరరె! క్రొవ్వు వత్తి వుందా మాడం?"


జయప్రదాదేవి కెవ్వుమంది. "గుమ్మంలో శంకరరావుగారు నిలబడి వున్నారు." అంది.

"గుమ్మంలో పల్చటి వెలుగు. వెలుగులో ఏమీ లేదు."

"కాదు. శంకరరావుగారే. అదిగో నావైపే వేలెత్తి చూపిస్తోన్నారు." ఆమె పిచ్చిగా అరుస్తోంది.

"మాడం. అక్కడ ఎవరూలేరు. కంగారు పడకండి! శంకరరావు గారికి మీరంటే ప్రేమ!"

ఆమె మీద వెలుగుపడింది. గుండ్రటి వలయం. క్షణంలో మాయమయింది. అంతే జయప్రదాదేవి కుప్పకూలిపోయింది!




"మాడం! క్రొవ్వు వత్తులూ అగ్గిపెట్టె తీసుకు వస్తాను. కదలకండి!" శిరీష్ గుమ్మంలోకి నడిచాడు.

కింద పడిన జయప్రదాదేవి కీచుమని అరుస్తోంది.

"వద్దు నన్ను వదలి వెళ్ళకండి. ఆయన నన్ను క్షమించరు. చంపేస్తారు!"

"ఫరవాలేదు మాడం! మీ భ్రమ! యిక్కడ ఎవరూ లేరు."

"శంకరరావుగారు! నేనే మిమ్మల్ని సూది గుచ్చి చంపాను. అది విషం! డాక్టర్ మాటల్లో పడి చంపాను. తర్వాత రామానందాన్ని చంపాను. ఒక నేరం మరో నేరానికి దారితీసింది. రామానందం నన్నే బెదిరించాడు. విషం సూది గుచ్చి చంపాను. పరాత్పరం అతడిని రోడ్డు మీద పారేశాడు. నన్ను శిక్షించండి! నన్ను చంపకండి!"

ఆమె జుత్తు పీక్కుంటోంది. "తాగిన మత్తులో పరాత్పరం శవాన్ని రోడ్డుకు అడ్డంగా... రూళ్ళ కర్రలాగా పారేశాడు!"

లైట్లు వెలిగాయి. విగ్గు తొలగించి సారథి నవ్వుతూ లోపలకు వచ్చాడు. ఆమెకు స్పృహ తప్పి పోయింది.

సారథి చేతిలో టార్చిలైటు వుంది.

"బాగా నటించావ్ సారథీ! రామారావును బతిమాలి అయినా నీకో సినిమా పాత్ర యిప్పించాలి!" శిరీష్ అతడి భుజం తట్టాడు.

డా.పరాత్పరం గదిలోకి వచ్చి డైలాగ్ మరచిన నటుడిలాగా చూడసాగాడు. సారథి అతడి మీదకు దూకి చేతులు విరిచి పట్టుకున్నాడు.

శిరీష్ అతడిని పరిహాసంగా చూశాడు.